

ఇంద్రార్చితను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## ఇంద్రార్చితకు అభినందనల వెల్లువ

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 24 : యూపీఎస్సీలో 739ర్యాంక్ సాధించిన ఇంద్రార్చితను గురువారం మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఆల్ ఇండియాలో 739ర్యాంక్ సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదువుల్లో ప్రోత్సహించాలని, చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు గోపాల్, యుగేందర్, మురళీధర్, వెంకటేష్, నందకిషోర్, శేఖర్, శివాజీ పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలిరండి



ఆమనగల్లు, ఏప్రిల్ 24: బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోనాపూర్ గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కడారి రాజు అన్నారు. ఈ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం గ్రామ నాయకులతో కలిసి రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను కడారి రాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శేఖర్, యాదయ్య, ఈదమయ్య, జంగయ్య, పెంటయ్య, శ్రీకాంత్, శ్రీశైలం, రాములయ్య, వెంకటయ్య, యాదగిరి ఉన్నారు.

## సాయిరెడ్డి చెరువు సందర్శన



చెరువు కట్టను పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈ ప్రతిమ, ఏఈలు రవీందర్, మనీషా

కొత్తూరు, ఏప్రిల్ 24: మున్సిపాలిటీ పరిధిలోని సాయిరెడ్డి చెరువును ఇరిగేషన్ ఏఈ ప్రతిమ గురువారం సందర్శించారు. అయితే సాయిరెడ్డి చెరువు పునరుద్ధరణ పనులను అమెజాన్ సహకారంతో సే ట్రీస్ స్వచ్ఛంద సంస్థ చేపడుంది. అయితే ఈ చెరువును 10 ఎకరాల నుంచి 33 ఎకరాల వైశాల్యంలో 300 మిలియన్ లీటర్ల నీరు నిండేలా పనులు చేపడుతున్నారు. ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మొదట చెరువులో మట్టిని తీసి కట్ట వైశాల్యాన్ని పెంచుతున్నారు. ఈ పనులను షాద్‌నగర్ ఇరిగేషన్ డీఈ ప్రతిమ, ఏఈలు రవీందర్, మనీశా పరిశీలించారు. కార్యక్రమంలో సే ట్రీస్ మేనేజర్ అమర్ పాల్గొన్నారు.

## 27న 'చలో వరంగల్' విజయవంతం చేయండి

బడంగ్‌పేట్, ఏప్రిల్ 24: మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన 'చలో వరంగల్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే మహాసభకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయాలని, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని అర్కల కామేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, భూపేష్‌గౌడ్, శీనునాయక్, దీప్లాల్ చౌహాన్, సునీత బాల్‌రాజ్, విజయలక్ష్మి, రజాక్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేకూరుస్తాం

**రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య**



మొయినాబాద్ : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్, ఏప్రిల్ 24: భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు చేకూరే విధంగా చర్యలు చేపడుతున్నట్లు రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ చట్టంలో రిజిస్ట్రేషన్‌కు ముందే భూమి సర్వే, మ్యాప్ రూపొందించి ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా, భూమి హక్కులు పొందే వీలుంటుందని చెప్పారు. భూ భారతి ద్వారా రైతుల భూముల వివరాల్లో తప్పులు సరి చేసుకునేందుకు తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్‌కు అప్పీలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి భూమికి భూదార్ సంఖ్యను కేటాయించి హక్కులు కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ అన్వర్, ఎంపీడీవో అపర్ణ, డిప్యూటీ తహసీల్దార్ మధు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్లు అక్తర్‌పాషా, సంజీవరెడ్డి, శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచులు రవీందర్, ప్రతాప్‌రెడ్డి, నర్సింహులు, జనార్దన్‌రెడ్డి, జంగయ్య, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మ్యుటేషన్‌కు ముందే భూ సర్వే**

మొయినాబాద్ : భూమి రిజిస్ట్రేషన్... మ్యుటేషన్‌కు ముందే హద్దులతో కూడిన భూ సర్వే తప్పనిసరిగా అవసరం ఉంటుందని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని స్టార్ కన్వెన్షన్‌లో భూ భారతి చట్టం అవగాహన సదస్సు తహసీల్దార్ గౌతం కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. అవగాహన సదస్సుకు కలెక్టర్‌తో పాటు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్‌కు ముందే భూమిని సర్వే చేసి హద్దు బందులు ఏర్పాటు చేసి మ్యాప్ తయారు చేసిన తరువాతనే సర్వే మ్యాప్ ఆధారంగా భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలా చేయడం వలన భవిషత్‌లో భూ సరిహద్దు గొడవలు ఉండవని చెప్పారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల పద్ధతిని ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ వద్ద పరిష్కారం కాకుంటే ఆర్డీవోకు, ఆర్డీవో వద్ద పరిష్కారం కాకుంటే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వీరి ద్వారా కూడా భూ సమస్యలు పరిష్కారం కాని యెడల భూమి ట్రిబ్యునల్‌లో అప్పీల్ చేసుకునే అవకాశం కూడా కల్పించడం జరిగిందన్నారు. మే 1 నుంచి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు భూ భారతిపై అవగాహన సదస్సులు నిర్వహించిన భూ భారతిపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. జూన్ ఒకటి నుంచి భూ భారతి ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ రైతులకు భూ సమస్యలు ఉండకూడదని, రెవెన్యూ అధికారులను మరింత ప్రజలకు చేరువ చేసి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని చెప్పారు. భూ భారతి భూ వివాదాల పరిష్కారానికి దోహదపడుతాయని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ గౌతంకుమార్, డి.వినోద్, ఆర్ఐలు రోజా, రాజేష్, సర్దార్‌నగర్ మార్కెట్ కమటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ జంగయ్య, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్, ఏవో అనురాధ, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, విక్రంరెడ్డి, యాదగిరిచారి, రాజుగౌడ్, సత్యనారాయణ, రమేశ్, మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, విజయరాజు, రాజేశ్‌గౌడ్, భాస్కర్, విక్రంరెడ్డి పాల్గొన్నారు.

## రాయితీని వినియోగించుకోవాలి

ఆదిబట్ల, ఏప్రిల్ 24: ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ పై 25 శాతం రాయితీని అర్హులైన ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎల్‌ఆర్‌ఎస్‌కు సమర్పించిన ఎల్1, ఎల్2, ఎల్3 దరఖాస్తులపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌ఆర్ఎస్‌తో ప్రభుత్వం అందజేస్తున్న అవకాశాన్ని చేజార్చుకోవద్దని, అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఇంతకంటే అవకాశం మరొక్కటి ఉండదని అన్నారు. అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ప్లాట్ల రెగ్యులరైజేషన్‌కు ప్రభుత్వం కల్పించిన ఎల్‌ఆర్‌ఎస్25 శాతం రాయితీని జిల్లాలోని అర్హులైన వారందరూ నిర్ణీత గడువులోగా సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 30వ తేదీ నాటికి ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ గడువు ముగుస్తున్నందున త్వరపడాలన్నారు. గడువు పొడిగించే అవకాశం లేకపోవచ్చని, మళ్లీ ఇటువంటి అవకాశం రావని, భూ యజమానులందరూ ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నెల 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు. క్రమబద్ధీకరించని భూముల్లో ఎటువంటి రిజిస్ట్రేషన్లు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరుగదని స్పష్టం చేశారు. అందుచేత అర్హులైన వారందరూ ఏప్రిల్ 30వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ప్రభుత్వం కల్పించిన రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హరీశ్‌రావును కలిసిన నేతలు



పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 24: అబ్దుల్లాపూర్‌మెట్టు మండల బీఆర్‌ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లోల పాండు గురువారం మాజీ మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో కలిశారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని, మండలం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలను తరలించాలని ఈ సందర్భంగా హరీశ్‌రావు సూచించినట్లు పాండు తెలిపారు. ఆయన వెంట పార్టీ నేత ఉదారి హరిబాబు తదితరులు ఉన్నారు.

## యువత క్రీడల్లోనూ రాణించాలి




విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

నందిగామ, ఏప్రిల్ 24 : యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. నందిగామ మండల మామిడిపల్లి గ్రామంలో జరిగిన ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగియడంతో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన మామిడిపల్ల జట్టుకు మొదటి బహుమతి, మొదళ్లగూడ జట్టుకు రెండో బహుమతి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, సత్యనారాయణ, హన్మంత్‌రెడ్డి, యాదగిరి, రఘుపతి, వెంకటేశ్, ప్రభు, ప్రతాప్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## ఉగ్ర మూకలను తుదముట్టించాలి

బడంగ్‌పేట్, ఏప్రిల్ 24:మహేశ్వరం నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ పార్టీ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అరకల కామేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన అమానుష ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉగ్ర దాడిలో 25 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఘటన కలచి వేసిందన్నారు. అమరులైన వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, భూపేష్ గౌడ్, శీను నాయక్, దీప్‌లాల్ చౌహాన్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, రజాక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాలరాజ్, యాదిరెడ్డి, సిద్దాల బీరప్ప, మదారి రమేశ్, యాదగిరి, చారి, మోహన్, అర్జున్ పాల్గొన్నారు.

# సవరణ హక్కులు సంస్థలకు కల్పించాలి



కడ్తాల్ : పలువురిని సన్మానిస్తున్న రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారెడ్డి

కడ్తాల్, ఏప్రిల్ 24: స్థానిక పాలన వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో స్థానిక సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయని రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. గురువారం కడ్తాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి లక్ష్మీనర్సింహారెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి లాలయ్య, కార్యదర్శి అల్లాజీ, ఎన్ఐఆర్‌డీపీఆర్ ప్రతినిధి నిధిసింగ్‌లను జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు భిక్షపతి, మహేశ్, నాయకులు వెంకటయ్య గౌడ్, చంధోజీ, రమేష్, రవి, శ్రీశైలం, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**పంచాయతీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేస్తాం**

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 24 : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని అబ్దుల్లాపూర్‌మెట్ పంచాయతీలో గురువారం గ్రామ సభ ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించారు. సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలతో స్వచ్ఛభారత్‌పై ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రత, ప్రతిఒక్కరూ మరుగుదొడ్ల నిర్మాణం, బహిరంగ మలవిసర్జనను నిషేధంపై అవగాహన, ప్రచారం, చెత్త నిర్వహణ పద్ధతుల్లో మార్పు, నీటిని పొదుపుగా వాడి, వృథా వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లింపు, విజ్ఞతతో ప్రజల్లో చైతన్యం, స్వచ్ఛభారత్ మిషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీనివాస్ తుల్జా ప్రసాద్‌రావు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయడం కోసం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని దేశంలో ప్రతి యేటా నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ సురేంద్రపాల్, సిబ్బంది ఉన్నారు.

**కేశంపేట:** మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు శానిటేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**మెరుగైన సేవలు అందించాలి**

కొత్తూరు : ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీవో అరుంధతి అన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో నీటి సరఫరా, పారిశుధ్యం, పరిశుభ్రత, సేవల స్థితిగతులపై దృష్టి సారించాలని ప్రజలకు వివరించారు. గ్రామ సభ సభ్యులతో సమస్టిగా స్వచ్ఛ సుజల్ గావ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, పంచాయతీరాజ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జిగా స్వాతిరెడ్డి

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 24: షాద్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా స్వాతిరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గురువారం ఆమెకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్, సభ్యులు, న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, నరసింహ, లింగం, రమేశ్, జయమ్మ, శ్రీశైలం, విజయ్‌కుమార్, విజయ్‌భాస్కర్, శ్రీనివాస్, నరేంద్రనాథ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నేడు కలెక్టర్ రాక

ఆమనగల్లు, ఏప్రిల్ 24: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి చట్టంలో భాగంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ లలిత తెలిపారు. ఆమనగల్లు మండలంలో ఈ అవగాహన సదస్సును ఆమనగల్లు పట్టణంలో లక్ష్మీ గార్డెన్‌లో శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరవుతున్నారు. మండంలోని ప్రజలందరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి




పెద్దఅంబర్‌పేట :కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 24: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను వదిలిపెట్టొదని హిందూ ఐక్యవేదిక నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ జాతీయ, కాషాయం జెండాలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీకి మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, బీఆర్‌ఎస్, బీజేపీ, బార్ అసోసియేషన్ సభ్యులు మద్దతు తెలిపారు. అదే విధంగా పట్టణ ముఖ్యకూడలిలో ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించి పాకిస్తాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక, వివిధ పార్టీల నాయకులు, నాయ్యవాదులు బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేష్, రచ్చయ్య, ప్రభాకర్, రమేష్, హరిభూషణ్, శివ, వంశీ, మురళీ, ప్రశాంత్, శ్రీనివాస్, నర్సింహ, శేఖర్, శంకర్, వేణుగోపాల్, ప్రభాకర్, మోహన్‌రావు, మనోహర్‌రెడ్డి, మణికంత, మాధవ్‌రెడ్డి, చందు, శేఖర్, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, వరలక్ష్మి, మహేష్, రాజు, రాఘవేందర్, అజయ్, విజయ్, జగదీష్, కృష్ణ, గజేందర్, రాజు, ప్రమోద్, కపిల్, ఓంప్రకాష్, భరత్, పవన్, మహేందర్ పాల్గొన్నారు.

**కొవ్వొత్తులతో నివాళి**

పెద్దఅంబర్‌పేట : కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల చేతుల్లో అసువులుబాసిన వారికి అబ్దుల్లాపూర్‌మెట్ సీపీఐ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మున్సిపాలిటీ పరిధి రావినారాయణరెడ్డి కాలనీలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాసంఘాల నాయకులు రవీంద్రాచారి, యాదిరెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**మాడ్గుల మండలంలో..**

మాడ్గుల : మండల కేంద్రంలోని మాడ్గుల హిందూ సంఘాల ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో అసువులు బాసిన మృతులకు కొవ్వొత్తుతో నివాళులర్పించారు. ఈ ఘటనకు కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలోని హిందు సంఘం నాయకులు పెద్దయ్యాయాదవ్, మల్లేశ్‌గౌడ్, శ్రీను, భూపేశ్‌చారి, రాఘుపతిగౌడ్, అశోక్, హరిశ్‌రెడ్డి, రాంకిషన్, వెంకటయ్యగౌడ్, శ్రీను, కృష్ణ, పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఎన్నిక

షాద్‌నగర్‌టౌన్,ఏప్రిల్24: పట్టణంలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహసభలను గురువారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యాక్షులు రజనీకాంత్ హాజరై ఎస్ఎస్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తుందని, అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ప్రణయ్, శంకర్, ఉపాధ్యక్షులుగా చరణ్, శ్రీకాంత్, శివ, తరంగ్, సహాయ కార్యదర్శులుగా అరుణ్, శ్రీకాంత్, స్టాలిన్, సభ్యులుగా వంశీ, శ్రీనివాస్, విప్లవ కుమార్, తనీష్‌లను ఎన్నుకున్నారు.

## గ్రామగ్రామాన గ్రామ సభలు



నందిగామ, ఏప్రిల్24: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా నందిగామ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, చేయాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుమతి మాట్లాడుతూ.. గ్రామాల్లో నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ, లేట్లు వంటి కనీస సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని, ఎలాంటి సమస్యలు ఉన్నా కార్యదర్శితో పాటు మండల అధికారులను సంప్రదించాలని సూచించారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక సాయం

కడ్తాల్, ఏప్రిల్ 24 : పేద కుటుంబాలకు ఉప్పల, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టుల ద్వారా అండగా ఉంటామని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా, కడ్తాల్ మండల్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పరమేశ్ అన్నారు. మండల పరిధిలోని చరికొండ గ్రామానికి చెందిన పద్మమ్మ, మైసమ్మ, సోమయ్య కుటుంబాలను పరామర్శించి, ఉప్పల ట్రస్టు ద్వారా 9 వేలు, గంప లక్ష్మయ్య ట్రస్టు ద్వారా రూ.6 వేలు ఒక్కొక్కరికీ రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలోని బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు జంగయ్య, మాజీ సర్పంచ్ నరసింహ, మాజీ సింగల్ విండో చైర్మన్ యాదయ్య, బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణ, సురేశ్, మహేశ్, రామకృష్ణ, ప్రశాంత్, శివ, శ్రీకాంత్, సురేశ్ ,వెంకటయ్య, శ్రీశైలం, నరసింహ, జంగయ్య, సాబేర్, యాదయ్య, శ్రీను, శంకరయ్య, రాజు, దర్గయ్య పాల్గొన్నారు.

**మండల పరిధిలో..**

మాడ్గుల : మండల పరిధిలోని నల్ల చెరువు గ్రామానికి చెందిన రాశిక మల్లయ్య చిన్న కూతురు చిన్నారి (2) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. విషయం తెలుకున్న గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు రెడ్డి కృష్ణారెడ్డి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేశ్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన రూ. 3 వేలు ఆర్థికసాయం గ్రామ యువకులతో అందజేశారు. కార్యక్రమంలో జంగయ్య, మహేశ్, వెంకటయ్య, సంజీవ పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యం



వాటర్ షెడ్ యాత్రలో మాట్లాడుతున్న పీడీ శ్రీలత

మంచాల, ఏప్రిల్ 24: వాన నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంచడమే వాటర్ షెడ్ పథకం ఉద్దేశమని డీఆర్‌డీవో పీడీ శ్రీలత అన్నారు. మంచాల మండలం తిప్పాయిగూడ చిత్తాపూర్ గ్రామాల్లో ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన వాటర్ షెడ్ యాత్రను పీడీ అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. ముందుగా గ్రామాల్లో అధికారులు, విద్యార్థులు, యువకులు, గ్రామస్తులతో కలిసి వాటర్ షెడ్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వర్షపు నీరు వృథాగా పోకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ పొలాల్లో చెక్ డ్యాంలను నిర్మించుకున్నట్లైతే భూగర్భజలాలు పెరుగడంతో రైతులకు లాభాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ సీవో రంగారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహరావు, మండల స్పెషల్ ఆఫీసర్ సుజాత, మంచాల ఎంపీడీవో బాలశంకర్, సహకార సంఘం చైర్మన్ హనుమంత్‌రెడ్డి, డైరెక్టర్ రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో చెట్లు నరికివేత

మంచాల, ఏప్రిల్ 24: విద్యాలయాల్లో పచ్చదనం పెంచేందుకే ప్రభుత్వాలు కృషి చేస్తుంటే మరోవైపు ఉపాధ్యాయులు అనాలోచిత నిర్ణయాల వలన పర్యావరణానికి శాపంగా మారుతున్నాయి. మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాల్సిన ఉపాధ్యాయులే చిన్నపాటి కారణాలు చూపుతూ 30ఏండ్ల క్రితం నాటిన చెట్లను నరికివేస్తున్నారు. మంచాల మండల పరిధిలోని లింగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం 30సంవత్సరాల కిత్రం నాటిని జమ్మి చెట్టును ఎలాంటి తీర్మాణాలు లేకుండా చెట్టును కొట్టి వేశారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

షాబాద్, ఏప్రిల్ 24: నేడు షాబాద్ మండలంలోని బోడంపహడ్, మన్‌మర్రి గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని షాబాద్ మండల విద్యుత్‌శాఖ ఏఈ కోటేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11కేవీ మన్‌మర్రి ఫీడర్‌కు దగ్గరగా ఉన్న చెట్లను తొలగింపు కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం 1గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

మొయినాబాద్, ఏప్రిల్ 24 : ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన వ్యక్తి చెరువులో శవమై కనిపించాడు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన రాజుసత్తయ్య పెయిటింగ్ పని చేసేవాడు. అయితే ఈ నెల 22న తెల్లవారు జామున 4 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. భార్య స్వప్న భర్త ఫోన్‌కు ప్రయత్నించగా ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో భర్త ఆచూకీ లభించకపోవడంతో పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేసింది. ఈ మేరకు అదృశ్యం అయినట్లుగా ఫిర్యాదు చేసుకున్న పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్న క్రమంలో గ్రామానికి సమీపంలో ఉన్న చెరువులో శవమై గురువారం కనిపించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.